## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 04.04.2018.**

# రోడ్డు ప్రమాదానికి గురైన విద్యార్ధినిని కాపాడిన నగర పోలీసులు

***సమయస్ఫూర్తితో విద్యార్థిని ప్రాణాలు కాపాడిన సిబ్బందిని అభినందించిన నగర పోలీస్ కమీషనర్***

నగర పోలీసుల తక్షణ చర్యలు, సమయస్ఫూర్తి కారణంగా రోడ్డు ప్రమాధానికి గురై తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్న 8వ తరగతి విద్యార్థినిని రక్షించడం జరిగింది. ప్రమాదానికి గురైన విద్యార్థినిని సకాలంలో హాస్పటల్‌కు తరలించడంతో పాటు పోలీసు సిబ్బంది రక్తదానం చేసి ఆ విద్యార్థిని ప్రాణాలు రక్షించి సామాజిక బాధ్యతను చాటుకున్న పోలీసు సిబ్బంది మరియు అధికారులను ది.4.4.18న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించడం జరిగింది.

అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన మల్లెల ప్రవన్న ది.03.04.2018న (15) బిషఫ్ అజరయ్య స్కూలులో 8వ తరగతి పరీక్షలు వ్రాసి రేడియోస్టేషన్ దగ్గర బందర్‌రోడ్డు దాటుతుండగా మద్యం సేవించి మోటారు బైక్‌పై త్రిపుల్ డ్రైవింగ్ చేసుకుంటూ వేగంగా వస్తున్న యువకులు విద్యార్థినిని బలంగా ఢీకొట్టగా రోడ్డుపై ప్రవన్న పడిపోయింది. అదే సమయంలో కంట్రోల్ రూమ్ వైపు నుండి ఆర్.టి.ఎ జంక్షన్ వైపు వస్తున్న ఆర్.టి.సి బస్సు క్రింద పడి ప్రవన్న తీవ్ర గాయాలపాలైంది. ఆ సమయంలో అటుగా వెళుతున్న సిటిసి ఏసిపి శ్రీ కృష్ణార్జునరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది గమనంచి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర రక్తస్రావం అవుతున్న విద్యార్థికి స్థైర్యం చెప్పి, ఆమెను 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించడం జరిగింది.

తీవ్ర రక్త స్రావంతో కోమాలోకి వెళ్ళిన యువతికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు మరొక హాస్పటల్‌కు తరలించాలని చెప్పడంతో ఆ విద్యార్థినిని వెంటనే సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు మరియు సూర్యారావుపేట ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ ఆదేశాల మేరకు విద్యార్థినికి మెరుగైన చికిత్త నిమిత్తం విజయవాడ హెల్ప్ హాస్పటల్‌లో చేర్పించడం జరిగింది. విద్యార్థినికి రక్తం అధికంగా పోవడంతో హాస్పటల్ సిబ్బంది వెంటనే రక్తం ఎక్కించాలని చెప్పడం జరిగింది. ఈ క్రమంలో డయల్ 100 ద్వారా రక్తం కావాలని వైర్‌లెస్ సెట్‌లో చెప్పడం జరిగింది. వైర్‌లెస్ సెట్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే విజయవాడ నగరంలో పనిచేస్తున్న 2వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీ కె.ఎస్.చక్రవర్తి (నెం. 1010), ఏపిఎస్‌పి 16వ బెటాలియన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీ వి.విజయ భాస్కర్ (నెం. 580), పోలీస్ కానిస్టేబుల్ శ్రీ షేక్ ఖాజా హుస్సేన్ (1074), శ్రీ కె.అప్పలరాజు (నెం. 858 )లు హెల్ప్ హాస్పటల్‌కు చేరుకుని రోడ్డు ప్రమాదంలో గాయపడిన మల్లెల ప్రవన్న (15)ను రక్త దానం చేసి ప్రాణాలను రక్షించడం జరిగింది.

రోడ్డు ప్రమాదానికి గురైన ప్రవన్నది నిరుపేద కుటుంబం. తండ్రి కొంత కాలం క్రితం మృతి చెందగా, ఆమె తల్లి గారు అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో చిక్సిత్స పొందుతుంది. అజిత్‌సింగ్ నగర్ వడ్డెర కాలనీలో తన పిన్ని వద్ద ఉంటూ ప్రవన్న 8వ రతగతి చదువుకుంది.

సమయస్ఫూర్తితో తక్షణ చర్యలు తీసుకుని మృత్యువుతో పోరాడుతున్న విద్యార్థినిని సకాలంలో హాస్పటల్‌కు తలించడం మరియు రక్తదానం చేసి విద్యార్థినిని ప్రాణాలు కాపాడిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించడం జరిగింది. కార్యక్రమంలో లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సౌత్‌జోన్ జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాస్, సి.టి.సి ఏసిపి కృష్ణార్జునరావు, సూర్యారావు పేట ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. మద్యం మత్తులో బైక్‌పై వేగంగా వచ్చి విద్యార్థిని ప్రమాధానికి కారణమైన యువకులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది.

--- xx ---